


## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగిని కృష్ణ ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్రకు మద్దతుగా ఎల్బీనగర్ శ్రీకాంతాచారి చౌరస్తాలో ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా.కాచం సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఎల్బీనగర్ నుంచి ప్రారంభమైన గేట్ వే ఆఫ్ తెలంగాణ ఉద్యమాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేసే విధంగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకోసం కృషి చేస్తున్న ఏకైక సంఘం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అన్నారు. ఎన్ని సంఘాలున్నా ఆ సంఘాలన్నింటికీ మద్ధతు తెలిపేందుకు కీలకంగా పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో నేరెళ్ల వెంకటరెడ్డి, కొత్తా రవి, ఆడాల యాదయ్య, సల్వా చారి, గుర్రం గోపాల్ రెడ్డి, శ్యాంసుందర్, కూర రమేశ్, నందనవనం క్రుష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్, ఆయాల నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలి

### జీ ఓ నంబర్ 96 ను అనుసరించి మళ్లీ నోటిఫికేషన్ వేయాలి

### - రాష్ట్ర అధ్యక్షురాలు కోలా రాజ్యలక్ష్మి



**విశ్వంభర, మలక్ పేట :** అంగన్వాడీ టీచర్, ఆయా ల నోటిఫికేషన్ ను తక్షణమే రద్దు చేసి ,జీ ఓ నంబర్ 96 ను అనుసరించి మళ్లీ నోటిఫికేషన్ వేయాలి అని మహిళ వికలాంగుల సాధికార సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కోలా రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా కి అంగన్వాడీ టీచర్ , ఆయా 15,982 ఉద్యోగాలలో 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం 4 శాతం 640 రావాలి అని కోరుతూ.. జనరల్ సెక్రటరీ స్వప్నతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లా లో మాత్రం మొత్తం వీహెచ్ మాత్రమే ఇచ్చారు అని, ఇదే నోటిఫికేషన్ లో వి హెచ్ , హెచ్ హెచ్, ఓహెచ్ జనరల్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేలకు దగ్గర అంగన్వాడీ సెంటర్స్ ఉన్నాయి. క్యాడర్ ప్రకారం 4 శాతం ఇవ్వాలి అని రాష్ట్రం లో చాలా మంది ఫ్లోరైడ్ వల్ల శరీరక వికలాంగులు ఎక్కువ గా ఉన్నారు. తక్షణమే నోటిఫికేషన్ రద్దుచేసి జీ వో 96 ను అనుసరించి మళ్ళీ నోటిఫికేషన్ వేసి వి హెచ్ , హెచ్ హెచ్, ఓహెచ్ 4 శాతం కు తక్కువ కాకుండా జనరల్ చూడాలి అని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతాయి అని అన్నారు.

## దేశ ప్రణాళికల రూపకల్పనలో గణాంకాల పాత్ర వెలకట్టలేనిది : ఏడీ రాజ్యం




**విశ్వంభర, హైదరాబాద్ :** దేశ ప్రణాళికల రూపకల్పనలో గణాంకాల పాత్ర వెలకట్టలేనిదని హైదరాబాద్ ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయ ఏడి రాజ్యం అన్నారు. సోమవారం జాతీయ గణాంక దినోత్సవం సందర్భంగా భారత గణాంక శాస్త్ర పితామహుడు, పద్మవిభూషణ్, ప్రొఫెసర్ పి.సి. మహాలనోబిస్ జయంతి నీ పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణాంకాల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ప్రతి ఏటా జూన్ 29 న జాతీయ గణాంక దినోత్సవం జరుపుకుంటున్నాము అని అన్నారు. సుస్థిర అభివృద్ధికి డేటా ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వ పథకాల రూపకల్పన, లబ్ధిదారుల ఎంపిక, అభివృద్ధి ఫలాల అంచనాకు కచ్చితమైన డేటానే ఆధారం అని సరైన గణాంకాలు లేకుండా సరైన ప్రణాళిక సాధ్యం కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ లు మనోహర్, ప్రభాకర్, డివైఎస్ ఓ లు శాంత , సుధాకర్, కృష్ణారెడ్డి, ఎంపీఎస్ ఓ లు నాంపల్లి నాగలక్ష్మి, తాటికొండ సంధ్యారాణి, వనిత, ఎనుముల సరిత, అలేఖ్య, సబిత, ఇందిరా, మత్స్యగిరి, నవీన్ శెట్టి, కుమార్ యాదవ్, ప్రవీణ్ కుమార్, వినోద్, హరీష్, కిరణ్ కుమార్, సూపరిండెంట్ నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


## రైతు భరోసా పంపిణీ పూర్తయిన తర్వాత 'రైతు ఆశీర్వాద సభ': భట్టి విక్రమార్క




**విశ్వంభర, చింతకాని:** తీవ్ర వర్షాల నేపథ్యంలో ఈనెల 30న చింతకాని మండలం మత్కేపల్లి అడ్డరోడ్డు వద్ద సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొబోయే రైతు ఆశీర్వాద సభను వాయిదా వేసినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సభ, పార్కింగ్ ప్రాంతాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా అధికారులతో కలిసి భట్టి విక్రమార్క సోమవారం పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజాభివృద్ధి కార్యక్రమాలను చూసి వరుణదేవుడు కరుణించాడని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితుల వల్ల రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని సీఎం సభను వాయిదా వేస్తున్నామన్నారు. రైతు భరోసా పంపిణీ పూర్తయిన అనంతరం త్వరలో 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారురైతు భరోసా పథకం నిధులను హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం విడుదల చేయనున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీపై ప్రతిపక్ష పార్టీలు అర్థంలేని ఆరోపణలు చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లలో రైతుబంధు కింద రూ.72 వేల కోట్లు అందించగా.. ప్రజాప్రభుత్వం కేవలం రెండేళ్లలో రూ.36 వేల కోట్ల సాయం అందించిందన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతు భరోసా కింద రానున్న తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు.

# చిన్న నిర్మాతలకు అండగా ఉంటాం


### ○ టీఎఫ్సీసీ ప్రధాన కార్యదర్శి డా.కాచం సత్యనారాయణ



విశ్వంభర, తెలంగాణ బ్యూరో : తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయం ముందు చిన్న నిర్మాతలకు, డిజిటల్ సినిమాలు తీసే వారికి అండగా ఒక్క రోజు దీక్ష చేశారు. టిఎఫ్ సిసి ప్రధాన కార్యదర్శి కాచం సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి పుష్కర కాలం కావస్తున్నా.. చిన్న నిర్మాతలను ఓ నలుగురు పెద్ద నిర్మాతలు వారి సినిమాలు రాకుండా అడ్డుకుంటున్నారు. పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్లో ఒక్క డిజిటల్ సినిమా రిలీకు రూ.3వేలు తీసుకుంటుంటే.. తెలంగాణలో రూ.10వేలు తీసుకోవడం దారుణమన్నారు. దీన్ని విరమించుకోకపోతే పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామన్నారు.పతాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో గతంలో చాలా సార్లు దీక్షలు చేసి చిన్న నిర్మాతలకు, చిన్న సినిమాగా అండగా నిలిచామన్నారు. వారితో పాటు ఈదీక్షలో నేను కూడా పాల్గొంటానన్నారు. తెలంగాణ సినీ కార్మికుల కోసం టిఎఫ్సీసీ అండగా ఉన్నటువంటి ఏకైక సంస్థ అన్నారు. ఈకార్యక్రమంలో ప్రసన్న కుమార్ దీక్ష సినిమా హీరో కిరణ్, సాయి వెంకట్, గురు రాజు పాల్గొన్నారు.



పీ అండ్ టీ కాలనీలోని ఎస్ఎస్ కన్వెషన్ హాల్లో జరిగిన కాచం శ్రీనివాస్ - కమళ దంపతుల కుమారుడు కాచం అభిషేక్ - మోనికల నిశ్చితార్ధానికి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించిన వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రిక ఛైర్మన్ డా. కాచం సత్యనారాయణ, కాచం సుష్మ తదితరులు.



శంకర్‌పల్లిలోని జెన్ కన్వెషన్ హాల్లో కాచం వెంకటహరి-భవాని దంపతుల కుమారుడు డా. అభిషేక్ - డా. శ్రవంతిగార్ల పుత్రిక డోలారోహణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రిక ఛైర్మన్ డా. కాచం సత్యనారాయణ, కాచం సుష్మ తదితరులు.

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా..

## ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూనే, కాంగ్రెస్ పథకాలు అమలు చేస్తున్నాం
- తప్పుకుంటూ పోతే మీ పాత చిట్టా బయటపెడతాం!
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కౌంటర్




విశ్వంభర, సంగారెడ్డి : సంగారెడ్డి నియోజకవర్గంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తనదైన శైలిలో పొలిటికల్ హీట్ పెంచారు. పోతిరెడ్డిపల్లిలో జరిగిన కళ్యాణాలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి ప్రయత్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు నిర్మలా జగ్గారెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. అప్పుల చిట్టాను బయటపెట్టిన నిర్మల:కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తులం బంగారం, మహాలక్ష్మి పథకం ఎప్పుడు ఇస్తారంటూ కాంగ్రెస్ హామీలను ప్రశ్నించారు. దీనిపై ఏమాత్రం తగ్గకుండా నిర్మలా జగ్గారెడ్డి అంతే వేగంగా రియాక్ట్ అయ్యారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అపారమైన అప్పులను తీర్చడానికే మాకు ప్రస్తుతం సమయం పడుతోంది" అంటూ గత పాలకుల ఆర్థిక వైఫల్యాలను ఆమె నేరుగా ఎండగట్టారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయకుండా ఒక్కొక్కటిగా పథకాలను అమలు చేస్తూ ప్రజలకు విరివిగా చేయూతనిస్తోందని నిర్మలా జగ్గారెడ్డి స్పష్టం చేశారు. మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఇలా హామీల గురించి మీరు తప్పుకుంటూ పోతే.. గత పదేళ్ల మీ పాలనలో ఇచ్చిన మోసపూరిత హామీలను మేము కూడా తవ్వాల్సి వస్తుంది.. జాగ్రత్త!" అంటూ నిర్మలా జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణ-కొరియా సాంస్కృతిక మహోత్సవానికి సన్నాహాలు



**విశ్వంభర, హైదరాబాద్ :** "తెలంగాణకొరియా మధ్య పర్యాటక, సాంస్కృతిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు అక్టోబర్ 25న హైదరాబాద్‌లో తెలంగాణకొరియా సాంస్కృతిక మహోత్సవం నిర్వహించేందుకు సూత్రప్రాయంగా అంగీకరించామని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.భారత్‌లోని కొరియన్ కల్చరల్ సెంటర్ (కేసీసీఐ) డైరెక్టర్, కొరియా రాయబార కార్యాలయం కల్చర్ అండ్ ప్రెస్ కౌన్సిలర్ హ్వాంగ్ ఇల్యాంగ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసింది.ప్రతిపాదిత మహోత్సవంలో తెలంగాణ, కొరియా కళలు, సంగీతం, నృత్యం, వంటకాలు, సంప్రదాయాలను ఒకే వేదికపై ఆవిష్కరించే అవకాశముందని మంత్రి తెలిపారు. భారత్‌లో, ముఖ్యంగా యువతలో కొరియన్ కేడ్రామాలకు పెరుగుతున్న ఆదరణ ఇరు ప్రాంతాల మధ్య సాంస్కృతిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు.కొరియా ప్రతినిధులు తెలంగాణతో సాంస్కృతిక, పర్యాటక రంగాల్లో భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కేసీసీఐ పరిపాలన విభాగాధిపతి కిమ్ కాంగ్‌హున్, కేసీసీఐ ప్రజాసంబంధాల విభాగాధిపతి ఇమ్ హ్విజే, తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కొరియా కాన్సుల్ జనరల్ సురేష్ చుక్కపల్లి పాల్గొన్నారు.

## ప్రశంస పత్రాలు అందజేత




**విశ్వంభర, చైతన్యపురి :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ చేతుల మీదుగా జగిత్యాల జిల్లాకు చెందిన పడాల జ్యోతి, జూపాక తిరుపతయ్యలకు చైతన్యపురిలోని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీరెల్లి వెంకట్ రెడ్డి, కొత్త రవికుమార్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దాతల సంఘం కార్యవర్గ సభ్యుల విస్తృత స్థాయి సమావేశం



**విశ్వంభర, చైతన్యపురి :** చైతన్యపురి లో తెలంగాణ రాష్ట్ర శరీర అవయవ దాతల సంఘం కార్యవర్గ సభ్యుల విస్తృత సమావేశం గౌరవ అధ్యక్షులు డా. ఎస్ . రామచంద్రారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా ఆగస్టు 1 నుండి 15 తేదీ వరకు జరిగే అవయవ దానం పక్షోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా మెడికల్, ఇంజనీరింగ్, డిగ్రీ, నర్సింగ్ , జూనియర్ కాలేజీలలో రాష్ట్ర అధ్యక్ష,ఉపాధ్యక్ష,ప్రధాన సహాయ కార్యదర్శులచే రక్త , అవయవ శరీర దానం పై శాస్త్రీయ అవగాహన కల్పించి అపోహలను తొలగించేలా కార్యక్రమాన్ని రూపొందించాలని అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రథమ స్థానాన్ని సుస్థిర పరచాలని,తెలంగాణ లోని అన్ని జిల్లాల్లో అవయవ శరీర దానం కమిటీల సభ్యులను జూలై 31లోగా ఎంపిక చేయాలని అన్నారు.ప్రతి నెలా 15 వ తేదిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుల విస్తృత సమావేశం జరపాలని, తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీ ఓ 121 ప్రకారం అవయవ దాతల అంతిమ సంస్కారాలు ప్రభుత్వం అధికార లాంఛనలతో జిల్లా కలెక్టర్ స్థాయి అధికారి హాజరుతో జరపాలని అని అన్నారు.,అవయవ దాత కుటుంబంలో అర్హత కలిగిన ఒక సభ్యులకు ప్రభుత్వం కనీసం కాంట్రాక్ట్ లేక ఔట్సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. సూర్యాపేట మెడికల్ కాలేజీ విద్యార్థిని కుమారి వి. సౌజన్య కు డా . రామచంద్రారావు , స్పెక్ట్ సంస్థ ద్వారా రూ.10000 ల చెక్కు,శరీర దాత ధనంజయ తన ట్రస్ట్ ద్వారా మరో రూ.10000/ ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కో కన్వీనర్ ఎల్ వి కుమార్, ప్రధాన కార్యదర్శి జి. గురు ప్రకాష్,సలహాదారులు ఎల్ గోవర్ధన్, ఎల్ అనురుద్రారెడ్డి,ఉపాధ్యక్షులు రత్నకుమారి, అంజయ్య, సహాయ కార్యదర్శులు ఎ. రజని, పి. కవిత, డి.రజిత, జాతీయ కోఆర్డినేటర్ ఎస్. శ్రీనివాస్,ఇ సి మెంబెర్స్ ఎం.రామోహన గౌడ్, ఎన్.విజయ శ్రీ, శరీర దాతలు ధనంజయ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




**సరూర్నగర్ సర్కిల్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సరూర్నగర్ సర్కిల్ లోఅర్బన ప్రాథమిక వైద్య హాస్పటల్ లో సర్వే చేయడం జరిగింది. సర్వేకు ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి పగడాల యాదయ్య ,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం చంద్రమోహన్, సిహెచ్ వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు వీరయ్య, కట్ట శ్రీను, ఎం గోపి నాయక్, బి పరశురాములు, సిపిఎం పార్టీ సభ్యులు, ఎల్లయ్య, యాదగిరి, కాశయ్య, నరసింహ రాజు హాజరయ్యారు.**

**(విశ్వంభర, సరూర్ నగర్)**


# రిపోర్టర్లు కావలెను

V3 NEWS
ప్రజా "విశ్వంభర"
తెలుగు దిన పత్రిక

ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్, న్యూస్ పేపర్ డిజైనర్స్, గ్రాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు, యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.

సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్,
మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి x రోడ్స్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.

సెల్: 9441222429, 8885402108